10

# ప్రభువు సంఘము: ఆరాధన (2)

గత పాఠంలోని ఎక్కువ భాగం: ప్రభురాత్రి భోజనం, దేవుని వాక్యము ఉపదేశించడం, ప్రకటించడం, ప్రార్థన, కానుకల సమర్పణ అనే ఆరాధనను వ్యక్తపరచే నాల్గు అంశాలమీద దృష్టి నిలిపాం. ఈ పాఠంలో, వ్యక్తపరచే అయిదవ విషయం: పాటలు పాడడం అనేదాన్ని చర్చించుదాం.

ఆరాధనను వ్యక్తపరచడంలో పాటలు పాడడం ఎల్లవేళలా సహజమైనదై యుంటుంది. పాత నిబంధనలో, "... నేను పాడెదను, యెహోవానుగూర్చి స్తుతిగానము చేసెదను" అని దావీదు పలికాడు (కీర్తన. 27:6సి). క్రొత్త నిబంధనలో సహితము ఆరాధనను వ్యక్తపరచడానికి స్తుతిగానము తప్పనిసరియైనదై ఉంది.

వ్యక్తిగతమైన భక్తి కలాపంలో కీర్తనలు పాడడం ఆరాధనలో ఒక భాగమైయుంది. "ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను" అని యాకోబు వ్రాశాడు (యాకోబు 5:13బి). తల్లిదండ్రులు, తాత ముత్తవ్వలు పాడుతూ పని చేసిన సంగతులు మనకు గుర్తుకు వస్తాయి.

పాటలు పాడడం మన బహిరంగ ఆరాధనలో ఒక భాగమైయుండాలని దేవుడు ఆజ్ఞాపించాడు. "సమాజముమధ్య నీ కీర్తిని గానము చేతును" అని హెబ్రీ. 2:12బి అంటుంది.[1] "ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటల తోను హెచ్చరించు" కొనుమని ఎఫెసులోని క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు (ఎఫెసీ. 5:19ఎ). "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచుండాలని" కొలస్సీలోని సంఘం చెప్పబడింది (కొలస్సీ. 3:16). 1 కొరింథీ. 14లో కూడికలోని బహిరంగ ఆరాధనకు సంబంధించి మార్గదర్శక సూత్రాలు వేసేటప్పుడు, "ఆత్మతో పాడుదును మనస్సుతోను పాడుదును" అని పౌలు క్రైస్తవులకు సూచించాడు (1 కొరింథీ. 14:15).

ఈ పాఠంలో, ఉల్లేఖనం బహిరంగ ఆరాధనమీద నిలుపబడింది. ఇక్కడి సూత్రాలు ప్రయివేట్ ఆరాధనకు సహా వర్తింపజేయబడవచ్చు.

## దేవుడు కోరేది ఏమి

కీర్తనలు పాడుటను గూర్చిన క్రొత్త నిబంధన లేఖన భాగాలు జాబితాలో మార్కు 14:26 చేర్చబడింది. ఒలీవ కొండకు వెళ్లకముందు యేసు, ఆయన శిష్యులు ఒక కీర్తన పాడినట్టు అక్కడ చెప్పబడింది.[2] అందులో అపొ. 16:25 కూడా చేర్చబడింది. అక్కడ అర్ధరాత్రిలో "పౌలును సీలయు, దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి" అని వ్రాయబడింది. ఇవి నాకు యిష్టం ఎందుకంటే, ప్రభువైన యేసును ఆయన శిష్యులును

పాడినట్టు నేను పాడడానికి యిష్టపడతాను. ముందుగా ప్రస్తావించబడిన లేఖన భాగాలతో పాటు ఈ క్రిందివి కలుపబడ్డాయి:[3]

> "ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును; నీ నామసంకీర్తనము చేయుదును" అని వ్రాయబడియున్నది (రోమా 15:9).
>
> ... ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును (1 కొరింథీ. 14:15).
>
> – నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజముమధ్య నీ కీర్తిని గానము చేతును అనెను (హెబ్రీ. 2:12).
>
> మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థన చేయవలెను; ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను (యాకోబు 5:13).

ఆరాధనలో కీర్తనలు పాడుటను గూర్చి మనం నేర్చుకోవలసినదంతా ఎఫెసీ. 5:19 మరియు కొలస్సీ. 3:16లో సంక్షిప్తం చేయబడింది. ఈ రెండు వచనాలు ఒకటిగా ఉంటాయి:

> ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు, ... (ఎఫెసీ. 5:19).
>
> సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవునిగూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి (కొలస్సీ. 3:16).

ప్రతి ఒక్కరు పాడాలని దేవుడు కోరుతున్నట్టు ఈ వచనాలు బోధిస్తున్నాయి. కీర్తనలు పాడాలనే ఆజ్ఞ ఏర్పరచబడిన కొందరికి యివ్వబడింది కాదు. అందమైన స్వరాలు కలిగినవారికి అది పరిమితం కాదు. ఆదేశాలు స్థానిక సంఘమంతటికి జారీ చేయబడ్డాయి. కూర్చుండి వినాలని దేవుడు ఎవరిని కోరలేదు. ప్రతి ఒక్కరు పాడాలని ఆయన కోరుతున్నాడు.[4] ఒక వ్యక్తికి పాడగల తలాంతు లేకపోవచ్చు అయితే పాత నిబంధన రచయిత అన్నట్టు తన హృదయములో దేవునికి "ఉత్సాహ ధ్వని చేయవచ్చు" (కీర్తన. 95:1; KJV).[5]

ఆరాధనలో తన ప్రజలు ఎలాటి పాటలు పాడాలని దేవుడు కోరుతున్నాడో కూడా ఈ లేఖన భాగాలు తెలుపుతున్నాయి. "సంగీతములు, కీర్తనలు, ఆత్మసంబంధమైన పాటలు." ఈ మూడు రకాలను వేరు చేయడం కష్టం.[6] అయితే అవన్నీ "ఆత్మ సంబంధమైనవే" ఆరాధనలో పాడే పాటలు శరీరానికి కాకుండ ఆత్మకు అపీలయ్యేవిగా ఉండాలి.[7]

పైగా, మన పాటలకు నిర్దేశం ఉండాలని ఈ రెండు లేఖన భాగాలు సూచిస్తున్నాయి.

కొన్ని సార్లు “ఒకనికొకడు బోధించుచు,” “ఒకనికొకడు బుద్ధి చెప్పుచు” అన్నట్టుండాలి. మరి కొన్ని సార్లు పైకి నడిపింపబడాలి: “మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుచు”; “మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు” ఉండాలి.

కీర్తనలలో అనేకములు హెచ్చరిక పాటలై ఉంటాయి – తోటి క్రైస్తవుల వైపుగాని, లేదా క్రీస్తును అంగీకరింవలసిన వారికి గాని ఉద్దేశింపబడియుంటాయి:

> ఓ సంఘమా సర్వాంగమా పరలోక రాజ్యపు – ప్రతి నామమా – యేసయ్యను ఎదుర్కొనగ – నీతి నలంకరించి సిద్ధపడుమా – ఓ సంఘమా వినుమా.[8]

> యేసుక్రీస్తు నిన్ను పిలిచెనుగా రావేల ఓ యువకా రావేల ఓ యువతీ – దుర్దినములు రాకముందే స్మరియించుము రక్షకుని ఘనమైన రక్షణను నిర్లక్ష్యము చేయకుమా నీ హృదయము ప్రభుకిమ్ము ప్రభు జీవము నీదగును.[9]

దేవునికిని, ప్రభువైన యేసుకును ఉద్దేశింపబడిన యితర పాటలున్నాయి:

> స్తుతియించుడి యెహోవా దేవుని – సూర్యచంద్రులారా పవిత్ర దూతగణ సేనాధిపతికి – ఉన్నత స్థలములలో యెహోవాను స్తుతించుడి – యెహోవాను స్తుతించుడి.[10]

> యేసుప్రభుని స్తుతించుట – యెంతో యెంతో మంచిది
> మహోన్నతుడా! నీ నామమును – స్తుతియించుటయే బహు మంచిది
> హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా – హల్లెలూయా.[11]

చివరిగా, క్రైస్తవులు కేవలం తమ పెదవులతో పాడుట మాత్రమే గాక, వారి హృదయములలో “ప్రభువును గూర్చి” పాడుచు “గానం చేస్తూ” ఉండాలని, “దేవుని గూర్చి వారి హృదయంలో గానం చేస్తూ ఉండాలని” ఈ లేఖన భాగాలు నొక్కి పలికాయి. వారు పాడే మాటలను ఆరాధకులు ఆలోచింపవలసినవారై ఉన్నారు. వారు “ఆత్మతోను ..., మనస్సుతోను” పాడవలసినవారై యున్నారు (1 కొరింథీ. 14:15). హృదయాంత రంగంలోనుండి రాని స్తుతిగానము యింటి పైకప్పును దాటిపోలేదు.

## దేవుడు కోరనిది ఏమి


మనం చదివిన లేఖన భాగాలలో ప్రస్తావింపబడిన “సాధనాలు” మానవ స్వరము, హృదయములనేవిగా నీవు గుర్తించి ఉండవచ్చు. సంగీత వాయిద్యాలను గూర్చిన ప్రస్తావనే రాలేదు.[12] క్రొత్త నిబంధన అంతా చదువు, ప్రభువు సంఘము యొక్క ఆరాధనలో వాయిద్యములున్నట్టు నీకు ఎక్కడా కన్పించదు.[13] వీణె వగైరా వాయిద్యాలు పాత నిబంధనలో ఉపయోగింపబడ్డాయి (ఉదాహరణకు కీర్తన. 150), కాని క్రొత్త నిబంధన కాలంలో క్రైస్తవ ఆరాధనలో అవిలేవు.[14]

మనం ఎరిగినంతవరకు, “ఆరాధనలో వాయిద్యాలు వాయించకూడదని” హెచ్చరిక ఆది క్రైస్తవులకు అవసరం లేకుండా పోయింది. అప్పుడు క్రైస్తవ ఆరాధననుండి వాయిద్యాలు ఎందుకు బహిష్కరించబడ్డాయి? ప్రభువు భోజనపు బల్లమీదనుండి కోకో – కోలా, హేంబర్గ్సు ఎందుకు బహిష్కరింపబడ్డాయో అదే కారణాన్ని బట్టి వాయిద్యాలు కూడా ఆరాధనలోనుండి బహిష్కరింపబడ్డాయి: ఖచ్చితంగా ఏమి కావాలని కోరుకున్నాడో,


అప్పుడు మిగిలినవన్నీ బహిష్కరింపబడతాయి.

దీన్ని కొన్ని సార్లు "బహిష్కరణ చట్టం" (the law of exclusion) అని పిలుస్తారు. (ఈ చట్టం తత్వ శాస్త్రంలో సహజంగా ఉపయోగించబడుతుంది). నీవు ఈ చట్టాన్ని గూర్చి వినకపోవచ్చునేమో గాని, అనుదిన జీవితంలో ఈ చట్టాన్ని మనం వినియోగిస్తాం: నీ యింటి ఆవరణానికి తెల్ల పెయింట్ వేయమని ఒకన్ని నీవు కూలికి పెట్టుకుంటే, "ఎర్ర రంగు వేయవద్దు ... నీలి రంగు వేయవద్దు ... పచ్చగాని, నల్ల రంగుగాని వేయవద్దు అని నీవు అతనికి చెప్పనవసరం లేదు. "తెల్ల రంగు వేయమంటే," ప్రతి రంగును బహిష్కరించినట్టే.


ఇలాటి బహిష్కరణ చట్టం యొక్క ఉదాహరణలు బైబిలు నిండా ఉన్నాయి. నోవహు ఓడ కట్టవలసినదిగా ఆదేశింపబడ్డాడు (ఆది. 6:14). ఒక ప్రత్యేకమైన "చెక్కతో దాన్ని కట్టాలని" అతడు ఆజ్ఞాపించబడ్డాడు: ఓక్, ఫైన్, చితిసారకపు మ్రాను, లేక యింకేదైనా అతడు వాడవచ్చునా?





ఎన్ని మ్రానులు తన చుట్టు ఉన్నా, దేవుడు నోవహు ఉపయోగించవలసిన మ్రానును ప్రత్యేకంగా సూచించాడు: చితిసారకపు మ్రానుతో నోవహు దానిని నిర్మించాలనేది దేవుని ఆజ్ఞ (ఆది. 6:14).[15] "ఓక్‌తో కట్టవద్దని గాని, లేక పైన్ ... లేక మరి ఏ యితర మ్రాను ఉపయోగించవద్దని" దేవుడు అతనికి సూచించలేదు. ఆయన చితిసారకపు మ్రాను అని ప్రత్యేకించి సూచించిన తరువాత మరి ఏ యితరమైన మ్రాను అయినా బహిష్కరింప బడిందే.




ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి తప్పించుకొని పోడానికి ముందుగా, తమ యిండ్లను సంహారకుడు ముట్టకుండునట్లు వారి ద్వార బంధాలకు గడప కమ్ములకు రక్తమును పూయవలసిందిగా వారు చెప్పబడ్డారు (నిర్గమ. 12:7, 13). “జంతు రక్తాన్ని ఉపయోగించండి” అని దేవుడు చెప్పియున్నట్టయితే, వారు చంపవలసిన జంతువును వారు కోరుకొని, ఆవునో, మేకనో, గొర్రెనో, యింకా దేనినో తమ యిష్టం చొప్పున జరిగించే వారు. అయితే గొర్రెపిల్లయొక్క రక్తాన్ని వాడవలసిందని దేవుడు ప్రత్యేకంగా సూచించాడు (నిర్గమ. 12:3, 7). “ఆవుదే గాని, మేకదే గాని, మరి ఏ యితర జంతువు యొక్క రక్తమును గాని ఉపయోగించ కూడదని ఆయన చెప్పలేదు.” ఆయన “గొర్రెపిల్ల”యని చెప్పినప్పుడు, అది మినహాయించి తక్కిన ప్రతి జంతు రక్తమును బహిష్కరింప బడినట్టే.




బాప్తిస్మం పొందమని దేవుడు ఆజ్ఞాపించాడు (అపొ. 2:38). ఈ ఆజ్ఞను గూర్చి ప్రభువైన యేసు “బాప్తిస్మం పొందేవానికి నీటిని ఉపయోగించమనియుంటే” మాత్రం నీటిని ఏ రూపంగానైనా ఉపయోగించవచ్చు: అంటే జనులకు నీటిని చిలకరించవచ్చు; జనులపై నీటిని కుమ్మరించవచ్చు; నీటిలో జనులను ముంచవచ్చు – అయితే, లేఖనాను సారమైన బాప్తిస్మము ముంచడమని మనం ముందుగానే చూచాం. “నీవు చిలకరించ కూడదు; నీవు నీళ్లు తలపై పోసి బాప్తిస్మమనకూడదని” క్రొత్త నిబంధన చెప్పనవసరం లేదు. ముంచడం ఎప్పుడు ప్రత్యేకించి చెప్పబడిందో, అప్పుడే చిలకరింపును, కుమ్మరింపును బహిష్కరింపబడ్డాయి.




క్రీస్తు ప్రభురాత్రి భోజనాన్ని స్థాపించినప్పుడు, "నా శరీరమును సూచించడానికి సాధారణమైన భోజనాన్ని; నా రక్తమునకు సూచనగా సాధారణమైన పానీయమును ఉపయోగించుడని" చెప్పియుంటే, ఏ భోజన పానీయాలను ఉపయోగించాలో సంఘం నిర్ణయించుకునేదే. అప్పుడే కొందరు హేంబర్గర్స్, కోకో–కోలా ఉపయోగించేవారు; మరి కొందరు వంటకాలు, పాలు ఉపయోగించి ఉండేవారే. ప్రభువైన యేసును, ఆది క్రైస్తవులును ఉపయోగించిన పులియని రొట్టెయు, ద్రాక్షారసాన్ని మనం ముందుగానే చూచాం. ప్రభువును ఆనందింపజేయ గోరినవారికి, "హేంబర్గర్స్, కోకో–కోలా ఉపయోగించవద్దు; వంటకాలు, పాలు ఉపయోగించవద్దు" అని చెప్పనక్కర లేదు. దేవుడు బయలుపరచిన వాటితో తృప్తిపడియుండడం వారికి తెలుసు.





పులియని రొట్టె, ద్రాక్షా రసమునకు బదులు వాటి స్థానంలో హేంబర్గర్స్ కోకో–కోలా పెట్టడం తప్పు అని నీవు చూడగలవా? ప్రభువు యొక్క బల్లకు హేంబర్గర్స్, కోకో–కోలా చేర్చడం తప్పని నీవు చూడగలవా?[16] ప్రభురాత్రి భోజనంతో హేంబర్గర్స్ కోకో–కోలా చేర్చడం దేవదూషణ చేయడమేనని ఒకవ్యక్తి చూడలేనట్టయితే, పాటలు పాడడంతో సంగీత వాయిద్యాలను చేర్చడం హానికరమని అతడు ఎన్నడు చూడలేడు.

ఆరాధనలో పాటలు పాడడం అనే అంశంతో బహిష్కరణ సూత్రం ఎలా వర్తిస్తుందో నీవు ఎదురు చూడక పోయియుండవచ్చు. "నీవు ఆరాధించునప్పుడు సంగీతాన్ని వినియోగించుమని" దేవుడు ఆజ్ఞాపించియుంటే, సంఘం పాడవచ్చు, వాయిద్యాలు

వాయించవచ్చు లేదా రెండింటిని కలిపి మనకు యిష్టం వచ్చినట్టు చేయవచ్చు. అయితే ఆయనకు ఏమి కావాలో దేవుడు ప్రత్యేకించి చెప్పాడు.

> … సంకీర్తనము చేయుదును … (రోమా 15:9).
>
> … పాడుదును … (1 కొరింథీ. 14:15).
>
> … మీ హృదయములో ప్రభువును గూర్చి పాడుచు (ఎఫెసీ. 5:19).
>
> … మీ హృదయములో దేవునిని గూర్చి గానము చేయుచు … (కొలస్సీ. 3:16).
>
> … గానము … (హెబ్రీ. 2:12).
>
> … ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను (యాకోబు 5:13).

"ఆరాధనలో సంగీత వాయిద్యములను వాడవద్దని" చెప్పనక్కరలేదు. క్రైస్తవ ఆరాధనలో ఆయన కీర్తనలు పాడమని సూటిగా చెప్పినప్పుడు, దానికి భిన్నంగా ఉన్న ప్రతి విధమైన సంగీతము బహిష్కరింపబడింది.




బహిష్కరింపబడే చట్టాన్ని ఆది క్రైస్తవులు అర్థం చేసికొన్నట్టున్నారు – ఎందుకంటె, పాత నిబంధన ఆరాధనలో ఉపయోగించిన వాయిద్యాలను వారు తమ ఆరాధననుండి తొలగించారు. వందల సంవత్సరాల తరువాత వచ్చిన కథోలిక్ సంఘము ఆరాధనలో ఆర్గన్ను ప్రవేశపెట్టునంతవరకు,[17] క్రైస్తవ ఆరాధనలో ఏదియు చేర్చబడలేదని[18] పండితుల్లో సాధారణమైన ఏకీభావముంది.

## ముగింపు

ఆరాధనకు వ్యక్తపరచే యితర కార్యములతో పాటు, పాటలు పాడడంలో సహా సరియైన కార్యములు సరియైన స్వభావం అవసరమైయుంది. దేవుడు ఏమి ఆజ్ఞాపించాడో దానిని ఆ విధంగానే చేయవలసినవారైనట్టు సభ్యులు అక్కరగలవారైయున్నారు. దేవుని ఆనందింపజేసే విధంగా వారి హృదయాలు సెట్ చేసికోవలసిన అవసరముంది (ఎఫెసీ.

5:10). ఆరాధనను వ్యక్తపరచడం ఆ కార్యము లేక ఈ కార్యము దేవుని ఆనందింపజేస్తుందని నేను అనుకోవచ్చు, కాని ఆయన తన గ్రంథమందు ఏది బయలుపరచాడో దాన్ని జరిగించడంవలన ఆయన ఆనందిస్తాడని నేను ఎరుగగలను.

వారు పాటలు పాడుచుండగా, దేవుని ఆనందింపజేసేలా తమ హృదయాలను నిలుపుకోవలసినవారైయున్నారు (అపో. 2:47; రోమా 14:11; 15:11; ఫిలిప్పీ. 1:11; హెబ్రీ. 13:15). "తమ హృదయములలో దేవునికి కృతజ్ఞతా పూర్వకంగా" క్రైస్తవులు పాడవలసినవారై ఉన్నారు (కొలస్సీ. 3:16) వారు "ఆత్మతోను, మనస్సుతోను" పాడవలసినవారైయున్నారు (1 కొరింథీ. 14:15; KJV).

నిజ ఆరాధకులు దేవుని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించడంలో "ఏమి" చేయాలో "ఎలాగు" చేయాలో అక్కరగలవారై యుండాలి (యోహాను 4:24).

---

సూచనలు

[1]రచయిత పాత నిబంధన లేఖనాన్ని పేర్కొన్నాడు, కీర్తన. 22:22. [2]మత్తయి 26:30ని కూడా చూడు. [3]జిహ్వాఫలము అర్పించుదము అనే లేఖన భాగం కూడా జాబితాలో చేర్చవచ్చు, హెబ్రీ. 13:15. ప్రతి లేఖనాన్ని దాని సందర్భంలో చదవడానికి నిశ్చయం చేసికో. [4]ఒకడు పాడడానికి అసాధ్యమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చు. అవి మినహాయింపులే గాని అది పద్ధతి కాదు. [5]కీర్తన. 95:1 చదువు. అక్కడ వ్రాయబడిన "ఉత్సాహధ్వని" అనేది కీర్తనలు పాడడానికి సంబంధించినదే. అది ఉత్సాహంగా చేయాలి. [6]"కీర్తనలంటే" స్తుతిగీతములని, "సంగీతము" లంటే – మామూలు పాటలని ... భావిస్తారు గాని మనం అలాటి విభజనగా ఆలోచింపనవసరం లేదు. ఆరాధించే పాటలలో అవి మూడు రకాలుగా చెప్పబడ్డాయి. [7]ఆత్మకు వర్తించాయా శరీరానికి వర్తించాయా అనేది కేవలం అభిప్రాయం మాత్రమే, కాని ఆత్మ సంబంధమైన కీర్తనలు పాడాలనేది దేవుని సూత్రమై యుంది. [8]132వ పాట "ఆత్మసంబంధమైన పాటలు," ఎడిటర్. జి. దేవదానం (Restoration Publication, Bangalore, 1990). [9]168వ పాట "ఆత్మసంబంధమైన పాటలు," ఎడిటర్. జి. దేవదానం (Restoraton Publication, Bangalore, 1990). [10]22వ పాట "ఆత్మసంబంధమైన పాటలు," ఎడిటర్. జి. దేవదానం (Restoration Publication, Bangalore, 1990).

[11]33వ పాట "ఆత్మ సంబంధమైన పాటలు," ఎడిటర్. జి. దేవదానం (Restoration Publication, Bangalore, 1990). [12]"వాయిద్యాలు" అని నేను ఉపయోగించినప్పుడు సంగీత వాయిద్యాలకు సంబంధించిందిగా సూచించాను. [13]కొన్ని సందర్భాలలో సంగీత వాయిద్యాలు ఉపయోగింపబడినట్టు క్రొత్త నిబంధనలో కన్పిస్తుంది. అయితే క్రైస్తవ ఆరాధన సందర్భంలో అవి ఎన్నడు కన్పించవు. ఉదాహరణలలో వాయిద్యాలు (1 కొరింథీ. 13:1లోలా) కన్పిస్తాయి. ధూప ద్రవ్యములతో (ప్రకటన 5:8లోలా). ప్రభువు సంఘపు ఆరాధనలో వాయిద్యాలు ఎన్నడు వాడబడలేదు. [14]పండితులు సాధారణంగా ఈ విషయంలో ఏకీభవిస్తారు. రెండు, మూడు శతాబ్దాలలోని క్రైస్తవులు ఆరాధనలో వాయిద్యాలకు వ్యతిరేకంగా బలంగా వ్రాశారు. [15]"చితిసారకపు మ్రాను" ఎందుకు అంత ప్రాముఖ్యమయిందో నేడు మనం ఎరుగము. దేవుడు ఏ రకమైన మ్రానును కోరాడో దాని ప్రాముఖ్యత నోవహుకు తెలుసు. [16]దేవుని ప్రత్యక్షతను చేర్చడం దానిని మార్చినంత ఘోరమైన పాపమై యుంటుంది (ప్రకటన 22:18, 19లను చూడు). [17]"A cappella" అంటే "chapel style." అని అక్షరార్థం. కేవలం గాత్ర సంగీతాన్ని చూపడానికి మాత్రమే నేడు ఈ పదం ఉపయోగింపబడుతుంది. [18]600లు మరియు 700లులో వాయిద్యాలను ప్రవేశపెట్టడానికి విఫల ప్రయత్నాలు జరిగాయి, కాని క్రీ. శ. 1250కి ముందు వాయిద్యాలు నిలిచియుండేలా ప్రవేశపెట్టబడలేదు.